




TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 133 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 19 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## డేట్ మీరు నిర్ణయిస్తారా?
## నన్ను నిర్ణయించమంటారా?
### మూడు కాదు.. 4 నెలలు ఉంటా



- నేడు ఉదయం తొమ్మిది గంటలకు మూసీ పరీవాహక ప్రాంతం వద్దకు వెళ్దామన్న హరీశ్ రావు
- నేడు బిజీ అయితే టైమ్...డేట్ చెప్పాలని సవాల్
- అబద్ధమే ఆశ్చర్యపడేలా రేవంత్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్ ఉందని ఎద్దేవా

మిగతా »»4లో



## తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి
# రూ.100 కోట్ల విరాళం

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు నిరంతర మద్దతు ఉంటుందని గౌతమ్ అదానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మిగతా »»4లో

- రూ.100 కోట్ల విరాళం అందించిన అదానీ
- అదానీ ఫౌండేషన్ తరపున ఈ మొత్తాన్ని అందించిన అదానీ గ్రూప్ అధినేత
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు
- రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

### మరోసారి రష్యాకి ప్రధాని మోడీ..
## బ్రిక్స్‌కి పుతిన్ ఆహ్వానం..

**ఢిల్లీ / శాసనసభ :** ప్రధాని నరేంద్రమోడీ మరోసారి రష్యా పర్యటనకు వెళ్లబోతున్నారు. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు బ్రిక్స్ సదస్సుకు మోడీ హాజరయ్యే అవకాశం ఉంది.అక్టోబర్ 22-23 తేదీల్లో కాజాన్‌లో జరిగే 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాలో పర్యటించనున్నారు. కజాన్‌లో జరిగే బ్రిక్స్ సదస్సు రష్యా అధ్యక్షతన జరుగుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. తన పర్యటన సందర్భంగా.. ప్రధాని మోడీ బ్రిక్స్ సభ్యదేశాల అధినేతలతో భేటీ కానున్నారు.''కేవలం గ్లోబల్ డెవలప్మెంట్ మాత్రమే కాకుండా భద్రత, బహూపాక్షికత బలోపేతం చేయడం" అనే థీమ్‌తో



ఈ సమావేశాలు జరగబోతున్నాయి. ఈ సమ్మిట్ కీలకమైన ప్రపంచ సమస్యలను చర్చించడానికి వేదికగా మారుతుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

మిగతా »»4లో

### ఎన్నికల వేళ..
## రాహుల్ నయా స్ట్రాటజీ



**ఢిల్లీ / శాసనసభ :** దేశంలో మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జారండ్‌లల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఫలితంగా ఈ రెండు చోట్లా రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికల్లో గెలుపోటములపై వ్యూహ,ప్రతివ్యూహాలను రచించుకుంటోన్నాయి అన్ని పార్టీలు. మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జారండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 44. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జారండ్ ముక్తి మోర్చా-కాంగ్రెస్- వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వాన్ని వహిస్తోన్నారు.నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జారండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి.

మిగతా »»4లో

## ఇసుక ఫ్రీ ఫ్రీ ఫ్రీ
### చంద్రబాబు ప్రభుత్వం సంచలన నిర్ణయం



**అమరావతి / శాసనసభ :** ఆంధ్రప్రదేశ్ ఇసుక విధానంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత ఇసుక పంపిన విధానంపై మాజీ సీఎం జగన్ ఆరోపణలు చేసిన రోజే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ లో ఇసుక తీసుకెళ్లడానికి చంద్రబాబు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల నుండి ఎడ్ల బండ్లలో మాత్రమే ఇసుక తీసుకు వెళ్లడానికి అవకాశం ఉండేది.అయితే స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ నుండి ట్రాక్టర్లలో కూడా ఇసుక తీసుకు వెళ్ళడానికి అనుబతి ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.


మిగతా »»4లో

### ఉచిత బస్సు ప్రయాణం
## స్కీంలో 100 కోట్ల
### మంది మహిళలు ప్రయాణించారు!: పొన్నం ప్రభాకర్



- ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో పథకాన్ని అమలులోకి తెచ్చామన్న మంత్రి
- తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిందని విమర్శ
- ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్న పొన్నం ప్రభాకర్

### ప్రభుత్వం అనాలోచితంగా
## జీవో29ని తెచ్చారు..



**శాసనసభ / హైదరాబాద్ :** గ్రూప్ 1 అభ్యర్థులపై లాఠీ ఛార్జీ చేయడం దారుణమన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగులపై లాఠీచార్జి ని ఖండిస్తున్నామని, ప్రభుత్వం గ్రూప్ 1 విషయంలో తప్పు చేసిందన్నారు.ప్రభుత్వం అనాలోచితంగా జీవో29ని తెచ్చారని, ఇది చిల్లర చర్య... ఈ జీవో ఎవరి ఆలోచన అని, గ్రూప్స్ పరీక్షను వాయిదా వేయాలి.. జీవో-29 పై చర్చ చేయండన్నారు. షాపుల్లో ఉన్నవారిని కూడా లాక్కొచ్చి మరీ కొడుతున్నారు. ఇదేం పద్ధతి, ప్రభుత్వం అబద్దాలు ఆడుతోంది. 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 30 వేల జాబ్స్ ఇచ్చామంటున్నారన్నారు.

మిగతా »»4లో

### రేవంత్ రెడ్డికి బంపరాఫర్...
# అది చెబితే రూ.50 లక్షలు



- 'రిజువనేషన్' అనే పదానికి సీఎం స్పెల్లింగ్ చెబితే బ్యాగ్ కొనిస్తానని ఆఫర్
- ఢిల్లీకి తీసుకువెళ్లడానికి రేవంత్ రెడ్డికి బ్యాగులు అవసరమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ తరపున బ్యాగ్‌ను బహుమతిగా ఇస్తామని వెటకారం

**శాసనసభ / హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను ఓ బంపర్ ఆఫర్ ఇస్తున్నానని... 'రిజువనేషన్' అనే పదానికి ఆయన స్పెల్లింగ్ చెబితే రూ.50 లక్షలు పట్టే కొత్త బ్యాగు ఇస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ నదిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు.రేవంత్ రెడ్డి రూ.50 లక్షలతో తొమ్మిదేళ్ల క్రితం దొరికాడని, కానీ ఇప్పటి వరకు ఆయనకు శిక్ష పడలేదన్నారు. ఎవరు కసబో... ఎవరు ఏమిటో ప్రజలు తేలుస్తారన్నారు. దేశ భద్రతా వ్యవస్థకు సంబంధించిన నిర్మాణాలను అడ్డుకొని కేటీఆర్ మరో కసబ్‌లా కావాలనుకుంటున్నారా? అని నిన్న రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా »»4లో

శాసనసభ

శనివారం 19 అక్టోబర్ - 2024

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..

### ఏడు క్వింటాళ్ల కుళ్ళిపోయిన కోడి మాంసం స్వాధీనం



**శాసనసభ /హైదరాబాద్ :** సికింద్రాబాద్ లో చికెన్ సెంటర్ లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేపట్టారు. బాలయ్య చికెన్ సెంటర్ లో అధికారులు తనిఖీలు నిర్వహించారు.కుళ్ళిపోయిన కోడి మాంసంతో పాటు కొవ్వు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. కుళ్లిన కోడి మాంసాన్ని కెమికల్స్ వేసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. నగరంలోని జనతా బార్ లకు కుళ్ళిన కోడి మాంసాన్ని బాలయ్య చికెన్ సెంటర్ ద్వారా సరఫరా చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏడు క్వింటాళ్ల కుళ్ళిపోయిన కోడి మాంసాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బాలయ్య చికెన్ సెంటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. బాలయ్య చికెన్ సెంటర్ ని సీజ్ చేశామని అధికారుల వెల్లడించారు. ప్రజలు రెస్టారెంట్ తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## స్కిల్ యూనివర్సిటీ కోసం... రేవంత్ రెడ్డికి రూ.100 కోట్ల విరాళం అందించిన అదానీ

ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, దాన కిశోర్, తదితరులు ఉన్నారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా యువతకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.స్కిల్ యూనివర్శిటీ లక్షలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడంతో పాటు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లను కూడా అందిస్తుంది. శిక్షణతోపాటు ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పటికే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. యూనివర్శిటీలో ప్రవేశం పొందడం వల్ల యువతకు ఉద్యోగానికి హామీ ఉంటుంది.కాగా, బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్నారు. నవంబర్ 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

## ఇసుక ఫ్రీ ఫ్రీ ఫ్రీ

### చంద్రబాబు ప్రభుత్వం సంచలన నిర్ణయం

గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు ఇసుక వ్యాపారమే చేశారని గతంలో చంద్రబాబునాయుడు ఆరోపించిన విషయం తెలిసిందే. మేము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం అమలులోకి తీసుకొస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందే నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారు.చంద్రబాబు అనుకున్నట్లే ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చింది. తక్కువ ధరకే ఇసుక తీసుకెళ్లడానికి చంద్రబాబు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇసుక రీచ్ ల నుండి ఎడ్ల బడ్లలో ఫ్రీగా తీసుకొని తీసుకువెళ్లడానికి మాత్రమే ఇన్ని రోజుల అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు ట్రాక్టర్ లో కూడా ఇసుక తీసుకెళ్ళడానికి అవకాశం ఇస్తున్నామని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతరుల జారీ చేసింది.ఇసుక విధానంలో కొన్ని మార్పులు చేయడంతో చిన్నచిన్న ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికార పార్టీ నాయకులకు ఇసుక కాంట్రాక్టులు ఇచ్చిందని మాజీ సీఎం జగన్ శుక్రవారం ఆరోపించారు. జగన్ ఆరోపణలు చేసిన కొన్ని గంటల తర్వాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ట్రాక్టర్లలో కూడా ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లడానికి అవకాశం ఇవ్వడం హాట్ టాపిక్ అయ్యింది.

## ఎన్నికల వేళ.. రాహుల్ నయా స్ట్రాటజీ

అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జేఎంఎం-కాంగ్రెస్- వామపక్షాలు, ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి.ఈ క్రమంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జారండ్‌లో పర్యటించనున్నారు. శనివారం రాంచీలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ పేరుతో కాంగ్రెస్ ఈ సభను నిర్వహించనుంది. రాహుల్ గాంధీ సహా జారండ్‌కు చెందిన పలువురు నాయకులు ఇందులో పాల్గొననున్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆగస్టులో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది కాంగ్రెస్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీన్ని నిర్వహించతలపెట్టింది. సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ పేరుతో దేశవ్యాప్తంగా సభలను నిర్వహిస్తూ వస్తోంది. తొలుత ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఈ సభను నిర్వహించింది. అనంతరం ప్రయాగ్ రాజ్, కొల్హాపూర్‌లల్లో ఈ సభలు జరిగాయి.ఇప్పుడు తాజాగా రాంచీలో ఈ సభ ఏర్పాటైంది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తరచూ రాజ్యాంగ ఉల్లంఘనలు చోటు చేసుకుంటోన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తోంది కాంగ్రెస్. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందంటూ చెబుతోంది.

## ఉచిత బస్సు ప్రయాణం స్కీంలో 100 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు!: పొన్నం ప్రభాకర్

ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 100 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ఈ పథకాన్ని అమలులోకి తెచ్చామన్నారు. గద్వాలలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులమయంగా మార్చారని బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు.ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణపై మోపారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రానివారు స్థానిక కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

## టూరిజం.. కేరాఫ్ తెలంగాణ!

**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** చారిత్రక, సాంస్కృతిక పర్యాటకానికి చాన్స్.. వైవిధ్యాన్ని గుర్తించి అభివృద్ధి చేయాలని సీఎం యోచన ప్రపంచాన్ని ఆకర్షించే అద్భుతమైన పర్యాటక సంపద తెలంగాణలో ఉందని, దాన్ని గుర్తించి..అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో రాతియుగం నాటి ఆనవాళ్లు మొదలు.. శతాబ్దాల నాటి చారిత్రక కట్టడాలు, సుసంపన్నమైన చరిత్ర, వైవిధ్యభరితమైన సంస్కృతి-సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, జీవన విధానం, భిన్నమైన పర్యాటక సంపద ఉన్నాయని.. వైవిధ్యాలను గుర్తించి, అభివృద్ధి చేస్తే.. విదేశీ పర్యాటకులను ఆకట్టుకోవచ్చని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది.



### పర్యాటకులు మమేకమయ్యేలా..!

హైదరాబాద్ గోల్కొండ కోట, చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, జూపార్క్, భద్రాచలం గోదావరి తీరంలో గిరిజనుల కొమ్ము నృత్యం, ఆదిలాబాద్ గోండుల గుస్సాడి, రామప్ప ఆలయంలో పేరిణీ, మేడారంలో సమ్మక్క, సారలమ్మ జాతర, పల్లెపల్లెనా సాగే బతుకమ్మ సంబురాలు, తుంగభద్ర తీరాన జోగులాంబ, నవ బ్రహ్మల ఆలయాలు, నాగార్జునసాగర్‌లో బుద్ధవనం, ధూళికట్ట, ముజ్జుగూడెం బౌద్ధ స్తూపాలు, కొలనుపాక జైన మందిరం, జాన్‌పహాడ్ సైదులు దర్గా, ఆదిలాబాద్, ఇతర జిల్లాల్లోని రమణీయమైన జలపాతాల్లాంటి అనేక వైవిధ్యభరితమైన పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి.. తెలంగాణకు ప్రపంచ పర్యాటక పటంలో చోటుదక్కేలా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

"పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంతానికి వెళ్లినపుడు.. అక్కడి విశేషాలతో అనుభూతి చెందాలి. చారిత్రక ప్రదేశానికి వెళ్లినపుడు దాని చరిత్ర, నాటి ప్రజల సంస్కృతి, అలవాట్లు తెలిసేలా ఏర్పాట్లు చేయాలి. గోల్కొండ కోటకు వెళ్లినపుడు దాని ప్రాశస్త్యాన్ని తెలిపే సమాచారంతోపాటు.. నాడు కుతుబ్‌షాహీలు ధరించిన దుస్తుల్లో ఫొటోలు దిగే సదుపాయం కల్పించాలి. రామప్ప ఆలయంలో పేరిణీ నృత్యం చూసే వెసులుబాటే కాదు.. పర్యాటకులు ఆ వేషధారణతో నృత్యం చేసే అవకాశమివ్వాలి. కొమ్ము, గుస్సాడీ నృత్యాలు చేసేలా ఏర్పాట్లు చేస్తే.. పర్యాటకుల మనసులో ఆ అనుభూతి చిరకాలం ఉండిపోతుంది. చార్మినార్‌లో గాజుల తయారీ, హైదరాబాద్‌కు ప్రత్యేకమైన దమ్ బిర్యానీ తయారీలో పర్యాటకులను భాగస్వాములను చేస్తే.. ఆ ప్రాంత సంస్కృతిని పూర్తిస్థాయిలో ఆస్వాదిస్తారు" అని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు.

### ఆధ్యాత్మిక పర్యాటకం

తెలంగాణలోని చారిత్రక హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన ఆలయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. ఖమ్మంలో భద్రాచల రామాలయం, పర్ణశాల, ముజ్జుగూడెం బౌద్ధస్తూపం, వరంగల్‌లో రామప్ప ఆలయం, వేయిస్తంభాల గుడి, కరీంనగర్‌లో వేములవాడ, ధర్మపురి, కాళేశ్వరం, కొండగట్టు ఆలయాలు, ధూళికట్ట బౌద్ధ స్తూపం, ఆదిలాబాద్‌లో బాసర సరస్వతి, మెదక్ చర్చి, నిజామాబాద్‌లో డిచ్‌పల్లి రామాలయం, ఆర్మూర్ సిద్ధుల గుట్ట, రంగారెడ్డిలో రాచకొండ కోట, మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపూర్ జోగులాంబ, నవబ్రహ్మల ఆలయాలు, నల్లగొండ జిల్లాలో నాగార్జున సాగర్ బుద్ధవనం, జాన్‌పహాడ్ దర్గా, కొలనుపాక జైన ఆలయాలను అభివృద్ధి చేస్తే.. అవి ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రాలుగా మారుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, తెలంగాణ సంస్కృతినే పర్యాటకంగా మార్చాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పల్లెపల్లెనా జరిగే బతుకమ్మ పండుగలో విదేశీయులు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ సూచించారు. బోనాల ఉత్సవాలకు కూడా ఇదే విధంగా ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. జానపద కళాకారులను ఒకే వేదికపై తీసుకువచ్చి, ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేయాలని పేర్కొన్నారు.

### జలపాతాల అడ్డా..!

తెలంగాణలోని ప్రతి జిల్లాల్లో రమణీయమైన జలపాతాలు ఉన్నాయి. ఆదిలాబాద్‌లో కుంటాల, పొచ్చెర, గాయత్రి, ఖమ్మంలో బొగత, వెన్నెల, వరంగల్‌లో భీమునిపాదం, కరీంనగర్‌లో సబితం, రాయికల్, నిజామాబాద్‌లో సిర్నాపల్లి, మెదక్‌లో పోచారం జలపాతం, నల్లగొండలో ఎత్తిపోతల, రంగారెడ్డిలో నానాజీపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలో మల్లెల తీర్థం జలపాతాలున్నాయి. ఈ ప్రాంతాల్లో పర్యాటకులకు మంచి సౌకర్యాలు, విడిది ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రకృతి ఒడిలో సేద తీరేవిధంగా అన్ని హంగులను సమకూర్చాలని యోచిస్తోంది. తెలంగాణలోని అడవుల్లో సఫారీ ఏర్పాట్లను చేయాలనుకుంటోంది. పర్యావరణపరంగా బఫర్ జోన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, నిబంధనలను పాటిస్తూనే.. ఫారెస్ట్ టూరిజంను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచనలు చేశారు.

## దీపావళి లోపు కొత్త ఆర్వోఆర్ చట్టం

**ముసాయిదా చట్టంపై సీఎం రేవంత్‌తో చర్చించిన మంత్రి పొంగులేటి**

**క్యాబినెట్ భేటీలోనూ చర్చకు అవకాశం**

**ఆర్డినెన్స్ లేదా అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల ద్వారా చట్టం అమలులోకి!**

**భూమాత కార్యాచరణ ప్రారంభం**



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** దీపావళి నాటికి కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) చట్టాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఇప్పటి వరకు ముసాయిదా ఆర్వోఆర్‌పై వచ్చిన సలహాలు, చేపట్టిన మార్పులు, పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన ఫలితాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వివరించినట్లు తెలిసింది. ఈ ఏడాది జూలై చివరిలో కొత్త ఆర్వోఆర్ చట్టం ముసాయిదాను ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై ఆగస్టు 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అభిప్రాయ సేకరణకు పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఆ తరువాత వెంటనే జిల్లా కలెక్టర్లతో అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు.రంగారెడ్డి జిల్లా యాచారం, నల్గొండ జిల్లా తిరుమలగిరి ప్రాంతాల్లో కొత్త చట్టం తీసుకురానున్న నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయగా వచ్చిన ఫలితాలను, సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముసాయిదా చట్టంలో మార్పులు, చేర్పులు చేపట్టారు. అలాగే గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఏర్పాటు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో భూ కమిషన్ల ఏర్పాటు వంటి అంశాలపై ఎక్కువ మంది నుంచి సూచనలు అందాయి. ముసాయిదాలో చేర్చిన పలు అంశాలపై సీఎంతో పొంగులేటి చర్చించినట్లు తెలిసింది. రాబోయే కేబినెట్ సమావేశంలో కొత్త ఆర్వోఆర్ చట్టంపై చర్చించే అవకాశం ఉందని, ఆ వెంటనే ఆర్డినెన్స్ లేదా ప్రత్యేక సమావేశాల ద్వారా చట్టాన్ని అమల్లోకి తీసుకొస్తారనే చర్చ జరుగుతోంది.భూమాత కార్యాచరణ షురూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని ప్రకటన చేసింది. ఇప్పటికే ధరణి పోర్టల్ నిర్వహణను నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీకి) అప్పగించిన ప్రభుత్వం భూమాత పోర్టల్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ధరణి పోర్టల్ వల్ల పెండింగ్‌లో ఉన్న 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులను భూమాత పోర్టల్ ద్వారా కొత్త ఆర్వోఆర్ చట్టంతో పరిష్కరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కొన్ని రెవెన్యూ చట్టాలను సవరించే పనిలో భాగంగా 2016లో రద్దు అయిన భూ ఆక్రమణ నిరోధక చట్టాన్ని తీసుకొచ్చేందుకు భూ చట్టాల నిపుణులతో చర్చించారు. అలాగే గ్రామస్థాయి ఉద్యోగుల ఎంపికకు సంబంధించి విధివిధానాలపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం వెల్లడించే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో కొత్త ఆర్వోఆర్ చట్టం, గ్రామ స్థాయి ఉద్యోగుల నియామకం, భూ చట్టాల సంస్కరణ, కొత్త చట్టాల రూపకల్పనపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు.

( మొదటి పేజీ తరువాయి )

### డేట్ మీరు నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా?

## మూడు కాదు.. 4 నెలలు ఉంటా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. రేపు ఉదయం తొమ్మిది గంటలకు గన్‌మన్‌లు లేకుండా మూసీ పరీవాహక ప్రాంతం వద్దకు, ఆ తర్వాత కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్‌కు వెళ్దామని... అక్కడి వారిని కలిసి మాట్లాడుదామన్నారు. రేపు కుదరదంటే టైమ్... డేట్ మీరు నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్న పెట్టిన ప్రెస్ మీట్‌పై ఆయన తీవ్రంగా స్పందించారు."ముఖ్యమంత్రి గారికి నేను ఛాలెంజ్ విసురుతున్నాను. మీరు డేట్ నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా? పోదాం... రేపు రమ్మంటే ఉదయం తొమ్మిది గంటలకు మీ ఇంటికి వస్తాను... లేదు మీకు ఏదైనా బిజీ షెడ్యూల్ ఉందంటే ఇంకో డేట్ టైమ్... మీరే ఇవ్వండి. కారు నేనే డ్రైవింగ్ చేస్తాను. నువ్వు పక్కన కూర్చో... ఇద్దరమే వెళ్దాం... గన్‌మన్‌లు లేకుండా వెళదామని చెప్పావు కదా... అక్కడి నుంచి నేరుగా మూసీ పరీవాహక ప్రాంతం వద్దకు వెళ్లి... అక్కడి బాధితులను కలుద్దాం... అక్కడి నుంచి కొండపోచమ్మ సాగర్‌కు వెళదాం... అక్కడి నుంచి మల్లన్న సాగర్ వద్దకు వెళదాం... అక్కడి నుంచి రంగనాయక సాగర్ వెళదాం... రేపు వెళదామా? ఎల్లుండి వెళదామా? రేపు ఉదయం తొమ్మిది గంటలకు నేను రెడీ" అని సవాల్ చేశారు.అబద్ధమే ఆశ్చర్యపడేలా రేవంత్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ పెట్టారని విమర్శించారు. సీఎం ఎలాంటి ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూసీకి ఆయన ఇచ్చిన నిర్వచనాలు విని జనం నవ్వుకుంటున్నారన్నారు. ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఏఐ టెక్నాలజీని చూపించారన్నారు. నీటితో కళకళలాడేలా నదిని బాగు చేయడమే పునరుజ్జీవమన్నారు. రివర్ ఫ్రంట్ అంటే ఏమిటి? దాని స్టంట్ ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు.నదిని శుభ్రం చేయడం నుంచే పనులు ప్రారంభం కావాలన్నారు. మూసీ సుందరీకరణలో భాగంగానే తాము 31 ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. మూసీలో పారిశ్రామిక వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసలు పని వదిలిపెట్టి హైడ్రా పేరుతో ఇళ్లు కూల్చడంపై దృష్టి సారించారని మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డికి బంపరాఫర్... అది చెబితే రూ.50 లక్షలు పట్టే తళతళలాడే బ్యాగ్ కొనిస్తా: కేటీఆర్ ఎద్దేవా

ఈ మాటలకు కేటీఆర్ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.ఢిల్లీకి తీసుకువెళ్లడానికి రేవంత్ రెడ్డికి బ్యాగులు అవసరమన్నారు. కాబట్టి 'రిజువనేషన్' అనే పదానికి కింద పేపర్ చూడకుండా స్పెల్లింగ్ చెబితే తళతళలాడే కొత్త బ్యాగును ఇస్తానని వ్యంగ్యం ప్రదర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ బహుమతి ఇస్తామని వెటకారంగా అన్నారు.గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం గ్రూప్-1 అభ్యర్థులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అశోక్ నగర్‌లో అభ్యర్థులపై జరిగిన లాఠీఛార్జీని ఆయన ఖండించారు. నిరుద్యోగులపై పోలీసులు జులుం ప్రదర్శించారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ తెలంగాణ ఉద్యమం నాటి అణిచివేత చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే అశోక్ నగర్ వచ్చి హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ... ఇప్పుడు పత్తాలేకుండా పోయారని విమర్శించారు.కేటీఆర్‌ను కలిసిన ఒమన్ అంబాసిడర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను భారత్‌లోని ఒమన్ అంబాసిడర్ ఇస్సా ఆల్ షిబానీ మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ నివాసంలో ఆయనను కలిశారు.

## ప్రభుత్వం అనాలోచితంగా జీవో29ని తెచ్చారు..

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు.అమలు చేయడం లేదని, గత ప్రభుత్వనికి ప్రస్తుత ప్రభుత్వానికి ఏమాత్రం తేడాలేదన్నారు. నోటిఫికేషన్ల విషయంలో కేసీఆర్ ఆలోచనా విధానం కాంగ్రెస్ అమలు చేస్తూ.. కోర్ట్ కేసులు, నోటిఫికేషన్ లోపాలు చేస్తున్నారని, నిరుద్యోగులకు కేటీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని అంటున్నాడన్నారు. సిగ్గుండాలి.. కేటీఆర్ పదేళ్ళలో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుని ఇప్పుడు పోరాటం అంటున్నారని, పేపర్ లీకేజీలకు, కోర్ట్ కేసులకు విద్యార్థుల, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కేటీఆర్ బాధ్యత వహించాలన్నారు.అంతేకాకుండా..'నేను అశోక్ నగర్ కి వెళ్తాను.. నిరుద్యోగుల తరపున పోరాడుతా.. సమస్యను జటిలం చేయకుండా ప్రభుత్వం స్పందించాలి.. విద్యార్థులు, నిరుద్యోగులకు అన్యాయం చేస్తే ప్రభుత్వాలు తారుమారు అయ్యాయి.. అశోక్ నగర్ లో మొదలైన ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించక ముందే ప్రభుత్వం దిగిరావాలి కేంద్ర మంత్రిగా కాకుండా.సామాన్య కార్యకర్తగా వెళ్తాను. గతంలో కేసీఆర్ కాళేశ్వరం అని పవర్ పాయింట్ ప్రజంటేషన్ పెట్టి లక్షకోట్లు ముంచాడు. ఇప్పుడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ మాతో మోసానికి తెరలేపారు. ప్రభుత్వం హైడ్రా పై పునరాలోచన చేయాలి. 12 వేల కుటుంబాలను ముంచి పొట్టగొట్టి మూసి సుందరికరణ దేనికి.? మూసి సుందరికరణ కోసం ప్రపంచ బ్యాంకు ముందు కాంగ్రెస్ సర్కారు సాగిలపడింది.. పేదలు అన్ని పర్మిషన్లు తీసుకుని కట్టిన ఇళ్లను ఎలా కూలగొడతారు.. అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోండి.. హైడ్రా అంటే ప్రజలకు భూతంలా కనిపిస్తుంది.హైడ్రా అంటే నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. హైడ్రా, గ్రూప్ వన్ అంశాలను ఆసరా చేసుకుని రేవంత్ ని దించేందుకు కొందరు మంత్రులు ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారంటీల అమలును పక్కదారి పట్టించేందుకు ఈ వివాదాలు రేపుతున్నారు.' అని బండి సంజయ్ అన్నారు.

### మరోసారి రష్యాకి ప్రధాని మోడీ.. బ్రిక్స్‌కి పుతిన్ ఆహ్వానం..

బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడానికి, భవిష్యత్ సహకారం కోసం సమ్మిట్ విలువైన అవకాశాలను అందిస్తుందని చెప్పింది.(బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనా) దేశాల నాయకులు 2006లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో మొదటిసారిగా సమావేశమయ్యారు. ఆ తర్వాత 2010లో సౌత్ ఆఫ్రికా ఈ గ్రూపులో చేరడంతో (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా) గా పేరు మార్చబడింది. ఈ కూటమి ప్రపంచ జనాభాలో 41 శాతం, జీడీపీలో 24 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 16 శాతానికి పైగా వాటాని కలిగి ఉంది. ప్రపంచంలో ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్ని ఒక చోట చేర్చే ముఖ్యమైన సమూహంగా ఉంది.సెప్టెంబర్ నెలలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్, కజాన్‌లో బ్రిక్స్ సదస్సుకి ప్రధాని మోడీకి ఆహ్వానం పంపారు. ఆహ్వానం సందర్భంగా ప్రధాని మోడీ తమకు మంచి స్నేహితుడిగా పేర్కొన్నారు. బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో భేటీ అయిన సందర్భంగా పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కాన్‌స్టాంటైన్ ప్యాలెస్‌లో దోవల్‌తో పుతిన్ సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోడీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత జూలైలో భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళ్లారు. ప్రస్తుతం మరోసారి వెళ్లబోతున్నారు.

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక



## మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**శాసనసభ /హైదరాబాద్ :** నగరంలో మూసీ సుందరీకరణ అంశంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పేదల ఇల్లు కూల్చకుండా మూసీ సుందరీకరణ చేయాలని ప్రభుత్వానికి సూచించారు.అలాగే,మూసీ నదిలో డ్రైనేజీలు కలవకుండా చూడాలన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మూసీ సుందరీకరణ చేసినా పునర్జీవం చేసినా మేం వ్యతిరేకం కాదు. మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ కట్టండి. డ్రైనేజీ మూసీలో కలవకుండా చూడండి. పేదల ఇల్లు కూల్చకుండా మూసీ సుందరీకరణ చేయవచ్చు.ఆ తర్వాత మూసీ పునర్జీవం చేయండి.రాష్ట్రంలో గ్రూప్-1 అభ్యర్థుల న్యాయ బద్ధమైన సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నా. తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ వ్యతిరేకం. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణలో ఇంకా వ్యతిరేకత ఉంది.లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లే ఇవ్వలేదు అంటూ కామెంట్స్ చేశారు.పనికిమాలిన మాటలు.పాగల్ పనులుకాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్

## దండకారణ్యంలో మావోయిస్టు వారోత్సవాలు



**శాసనసభ /హైదరాబాద్ :** చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని అబూజ్ మద్ తో పాటు దండకారణ్యం ప్రాంతాల్లో మావోయిస్టు వారోత్సవాలు ఘనం గా జరుగుతున్నాయి. ఒకవైపు మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుని పడుతున్నప్పటికీ మరోవైపున మావోయిస్టు పార్టీ తమ కార్యక్రమాల్ని కొనసాగిస్తూనే ఉంది తాజాగా దండకారణ్యంలో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమీకరణ అయ్యారు.పలు గ్రామాల గిరిజనుల ను ఒక చోటికి చేర్చి మావోయిస్టు వారోత్సవాలని నిర్వహించారు.. అమరులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పనిచేసిన రామకృష్ణ తో పాటు దప్పు రమేష్ ,నర్మద ఇంకా పలువురి ఫోటోలని దండకారణ్యంలో ఒక చోట ఏర్పాటు చేసి వారికి శ్రద్ధాంజలి ఘటించారు .అంతేకాకుండా స్థూపాల నిర్మాణం చేపట్టి అమరులకి వందనాలను చేశారు. ఈ సందర్భంగా పాటలు పాడుతూ గిరిజనులని చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా మావోయిస్టులు విడుదల చేసిన వీడియోలో స్పష్టం అవుతుంది .అయితే ఇదే వీడియోలో తెలుగులో కూడా పాటలు పాడుతూ మావోయిస్టు అమరులకి శ్రద్ధాంజలి ఘటించారు..

## రేవంత్ చేసేది మూసీ లూటిఫికేషనే: పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కేటీఆర్



**శాసనసభ /హైదరాబాద్ :** మూసీ ప్రక్షాళనపై గురువారం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ ఎద్దేవా చేశారు. మూసీని మురికి కూపంగా తాము మార్చలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏం చేసింది, ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసిందనేదానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.మూసీని మురికికూపంగా మార్చిన పాపం కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలదేనని కేటీఆర్ అన్నారు. తాము మూసీని కరకట్టలతో కాపాడాలనుకున్నామని చెప్పారు. తాము రూ. 16,634 కోట్లతోనే మూసీ ప్రక్షాళనకు డీపీఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రూ. లక్ష కోట్లంటూ ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టుని తీసుకొచ్చిందని కేటీఆర్ ఆరోపించారు.నిన్న సీఎం రేవంత్ రెడ్డి దాదాపు రెండున్నర గంటల పాటు తాను ఏదో విజ్ఞాన ప్రదర్శన చేస్తున్నానని అనుకుని తన సంపూర్ణమైన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేయని సర్వేలను చేసినట్టు.. అబద్ధాలు, అర్ధ సత్యాలను అర్థంపర్థం లేని అసంబద్ధ వాదనలను సంపూర్ణంగా బయపటెట్టి తన పరువు తానే తీసుకున్నారని కేటీఆర్ విమర్శించారు.మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి సర్వే జరగలేదు. మా ఇంటికి ఎవరు రాలేదు.. సర్వే జరగలేదని ప్రజలే చెబుతున్నారు. ఈయనేమో(రేవంత్ రెడ్డి) రెండు నెలల నుంచి సర్వే చేస్తున్నామని అబద్ధాలు ఆడుతున్నారు. ఇక జేసీబీలతో, కూలీలను పెట్టి ఇళ్లు కూలగొడుతున్నారు. ఇందుకు సాక్ష్యంగా సోషల్ మీడియాలో కూడా వీడియోలు వచ్చాయి. మూసీ పరివాహక ప్రాంతంలో ఇళ్లను కూలగొట్టేందుకు వచ్చిన ఓ కూలీ కూడా బాధపడ్డట్టు సోషల్ మీడియాలో వీడియోలు వచ్చాయని కేటీఆర్ చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తున్న క్రమంలో గ్రాఫిక్స్ మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. లక్షన్నర కోట్ల కుంభణానికి కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు.. దాన్ని సమాజం గమనిస్తుందన్నారు.'మీరు ఆరు గ్యారెంటీలను అటకెక్కించారు. 420 హామీలతో ప్రజల గొంతు కోశారు. ముఖ్యమంత్రి మూసీ ప్రేమంతా.. ఢిల్లీకి పంపే మూటల కోసమే అని తేలిపోయింది' అని రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై నల్గొండ మంత్రులు జ్ఞానం పెంచుకోవాలంటూ హితవు పలికారు.

## తెలంగాణ పరువు తీస్తున్నారు: జగదీష్‌రెడ్డి ఫైర్




**శాసనసభ /హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సీఎం స్థాయిని దిగజార్చేలా ఉన్నాయని, రాష్ట్ర ప్రజల పరువు పోయేలా ఆయన ఉపన్యాసాలుంటున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు.శుక్రవారం(అక్టోబర్ 18)సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.'ఎవరో రాసిచ్చిన పాఠం చదవడం రేవంత్ మానేస్తే మంచిది. తెలంగాణ ఆదాయం పెంచింది కేసీఆర్. 2014 బడ్జెట్‌ను ఇప్పటి బడ్జెట్ పోల్చి చూస్తే ఎవరు ఆదాయం పెంచారో తెలుస్తుంది. అప్పులు మంత్రుల జేబులో నుంచి కడుతున్నట్లు అతితెలివిగా మాట్లాడుతున్నారు.420 హామీలొద్దు. కనీసం కేసీఆర్ ఇచ్చిన పథకాలైనా ఇస్తే చాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ఆదాయం,అప్పులపై చర్చకు మేం సిద్ధమే. సెక్యూరిటీ లేకుండా సీఎం మూసీ ప్రాంతంలో తిరిగి చూపించాలి. మూసీ కూల్చివేతల తర్వాత సెక్యూరిటీ పెంచుకుని ప్రగల్భాలు పలుకుతున్నారు. అశోక్ నగర్ పేరు వింటే రేవంత్‌కు భయమేస్తోంది. సీఎం ఏకపక్షంగా వెళుతున్నారని కాంగ్రెస్ సీఎంలే అంటున్నారు.

## సారం లేని భూమి.. విద్య లేని జీవితం ఒక్కటే: మంత్రి సీతక్క



**శాసనసభ /హైదరాబాద్ :** సారం లేని భూమి.. విద్య లేని జీవితం ఒక్కటేనని అన్నారు మంత్రి సీతక్క. దేశ ముఖచిత్రాన్ని మార్చేది విద్యనే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో సమానత్వ సాధన దిశలో విద్య కీలకం అంటూ సీతక్క చెప్పుకొచ్చారు. గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో హైసా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ విద్య సదస్సుకు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..'గిరిజన ప్రాంతాల్లో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహిం చేందుకు మీరంతా సమావేశమైనందుకు అభినందన లు. కార్పొరేట్, సాఫ్ట్‌వేర్ కంపెనీలు జీవోలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చిన నిర్మాన్ సంస్థ ఫౌండర్ మయూర్‌కి ప్రత్యేక అభినందనలు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్యను అందించటానికి మీరంతా ముందుకు వచ్చారు.సారం లేని భూమి విద్య లేని జీవితం ఒక్కటే. అందుకే విద్య అనేది చాలా ముఖ్యం. దేశ ముఖచిత్రాన్ని మార్చేది విద్యనే. సమాజంలో ఇంకా అంతరాలు ఉన్నాయి. విద్యా బోధనలో కూడా అంతరాలు ఎక్కువగా ఉన్నాయి.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలు ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉంది. మైదాన ప్రాంతాల, అటవీ ప్రాంతాల మధ్య విద్య విషయంలో ఎంతో వ్యత్యాసం ఉంది. పట్టణ ప్రాంతాలకు మెరుగైన విద్య అందుతుంది.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారు. అందుకే విద్యలో ఉన్న అంతరాలను తొలగించాలి. సమానత్వ సాధన దిశలో విద్య కీలకంహైదరాబాద్‌లో ఎలాంటి ఎడ్యుకేషన్ ఉందో, మారుమూల పల్లెలో అలాంటి విద్య ఉండాలి.ఆ దిశగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది. గ్రామీణ విద్యార్థులు అవకాశం కల్పిస్తే బాగా రాణిస్తారు. అందుకే గ్రామీణ విద్యా వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది. అందుకు మీ వంతు సహకారం అందించండి. సమాజంలో రెండు వర్గాలు ఉన్నాయి.ఉన్నత విద్యావంతులున్న సమాజంలో కనీస విద్య లేనివారు సమాజంలో ఉండటం బాధాకరం.అందుకే అంతరాలను తగ్గిం చేందుకు మీ వంతు చేయూత ఇవ్వండి. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి, అప్పుడే అందరికీ సమాన అవకాశాలు అందుతాయి. అప్పుడు సమాజంలో పోరాటాలు ఉండవు.పాలన,అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నదే మా లక్ష్యం. అభివృద్ధి వికేంద్రీకరణ జరగకపోతే వివక్షతా భావం ప్రజల్లో పెరుగుతోంది. మీరంతా గ్రామాలకు తరలండి.. అటవీ గ్రామీణ పరిస్థితులను చూడండి. విద్యా వ్యవస్థ సరిగా లేనిచోట పర్యటించి ప్రణాళిక రూపొందించండి. ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో విద్య అభివృద్ధికి కృషి చేస్తే దేవుళ్లుగా మిమ్మల్ని ఆరాధిస్తారు. ఒక్కో కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోండి.అప్పుడు మీరే మార్పునకు నాంది పలికిన వారు అవుతారు. మనసుంటే మార్గం ఉంటుంది. ములుగు ఎన్నో ప్రత్యేకతలకు వేదిక.. అందరూ అక్కడ పర్యటించండి. ఏసీ గదిలో పనిచేసే మీరు అప్పుడప్పుడు అడవి గాలి పీల్చుకోవాలి. ములుగుకి వచ్చి డిజిటల్ విద్య బలోపేతానికి కృషి చేయండి' అంటూ కామెంట్స్ చేశారు.

## హుస్సేన్ సాగర్ నీటిని కొబ్బరి నీళ్లు చేస్తా అన్నారు ఏమైంది?.. హరీష్ రావు కు జీవన్ రెడ్డి కౌంటర్..



**శాసనసభ /హైదరాబాద్ :** మల్లన్న సాగర్, మూసీ బాధితుల వద్దకు పోదాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి కి హరీష్ రావు సవాల్ పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.హుస్సేన్ సాగర్ నీళ్లు కొబ్బరి నీళ్లు చేస్తా అన్నారు ఏమైంది? అంటూ మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మల్లన్న సాగర్ కి హరీష్ వెళ్తే అక్కడి జనమే అడ్డుకున్నారని గుర్తుచేశారు. మేము ఎప్పుడు అక్కడ ఉండే వాళ్ళమే అన్నారు. మూసి మీద మీకున్న అభ్యంతరం ఏంటి..? అని హరీష్ రావును ప్రశ్నించారు. ప్రభుత్వం కి సలహాలు సూచనలు ఇవ్వకుండా.. మురికి అలాగే ఉండాలి అంటారు ఏంటి..? అని మండిపడ్డారు. మూసి రివర్ బెడ్ లో ఉన్న వాళ్ళను ఇప్పటికే తరలించారని తెలిపారు.బఫర్ జోన్ లో వారికి పునరావాస చర్యలు తీసుకుంటుందని క్లారిటీఇచ్చారు. దాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ వాళ్ళు మాట్లాడుతున్నారని తెలిపారు. అడ్డుకోవాలని ఆలోచనే తప్పితే.. కేటీఆర్..హరీష్ కి సలహా ఇచ్చే ఆలోచన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్సేన్ సాగర్ నీళు కొబ్బరి నీళ్లు చేస్తాన్నాడు.. ఏమైంది? అని హరీష్ కు ప్రశ్నించారు. పదేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేదు బీఆర్ఎస్.. కానీ మేము పది నెల్లలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గ్రూప్ 1 ఇప్పటికే ఓసారి వాయిదా వేశారు. కానీ బీఆర్ఎస్ ఉద్యోగాలు ఇస్తే కాంగ్రెస్ కి బెనిఫిట్ అవుతుందని వాయిదాల వేయాలని కోరుతున్నారన్నారు. బీజేపీ నేతలు కూడా సంకుచితంగా ఆలోచన చేయకండి అన్నారు. ప్రభుత్వం హుస్సేన్ సాగర్ నీ ప్రక్షాళన చేయాలని.. మూసి ప్రక్షాళన వెంటనే చేపట్టాలన్నారు.

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.. అన్ని బెంచ్‌లలో జరిగే వాదనలు ప్రత్యక్ష ప్రసారం..



**శాసనసభ / న్యూఢిల్లీ :** భారత న్యాయ చరిత్రలో మరో ముందడుగు పడింది. సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్ లలో జరిగే వాదనలు ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేయబోతున్నట్లు ప్రకటించింది.కొత్తగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో ఈ ప్రయోగాత్మక పరిశీలన చేయబోతున్నట్లు తెలిపింది. లోటుపాట్లు సవరించి.. త్వరలోనే అధికారికంగా సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్ లలో జరిగే వాదనలు, తీర్పులు ప్రజలు ప్రత్యక్ష ప్రసారంలో చూసేలా అందుబాటులోకి తీసుకురానున్న ట్లు పేర్కొనిందిద. అయితే, ఇవాళ ఒక టెస్ట్ ఫార్మాట్ లో ప్రత్యక్ష ప్రసారం చేయగా.. యూట్యూబ్ ఛానెల్ కు బదులుగా కోర్టుకు చెందిన సొంత అప్లికేషన్ పై లైవ్ ప్రసారం చేశారు.అయితే, 2022 నుంచి రాజ్యాంగ ధర్మాసనం ప్రజా ప్రాముఖ్యత కలిగిన కేసు వాదనలు, తీర్పులను మాత్రమే ప్రజలు వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. అప్పట్లో సర్వోన్నత న్యాయస్థానం విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించిన తొలి రోజు 8 లక్షల మంది చూశారు. ఇటీవల నీట్-యూజీ విషయంలో ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విచారణలు, ఆర్జీ కర్ హస్పటల్ లో జూనియర్ డాక్టర్ హత్యకు సంబంధించి సుమోటోగా స్వీకరించిన కేసును కూడా ప్రజా ప్రయోజనాల పరిగణనలోకి తీసుకుని ప్రత్యక్ష ప్రసారం చేసింది.

## తెలంగాణలో 9 యూనివర్సిటీలకు వీసీల నియామకం



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో పలు వర్సిటీలకు వీసీలను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రభుత్వం వీసీల నియామకా నికి దరఖాస్తులు స్వీకరించింది. దాదాపు 1380కిపైదరఖాస్తులు రావ డంతో అర్హుల ఎంపిక బాధ్యతను విద్యాశాఖ సెర్చ్ కమిటీలకు అప్పగించింది. దరఖా స్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ.. ఒక జాబితాను ఇటీవల గవర్నర్‌కు పంపింది. ప్రభుత్వం పంపిన జాబితాకు ఆమోదం తెలిపిన గవర్నర్.. తొమ్మి వర్సిటీలకు వీసీలను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.కొత్తగా నియమితులైన వీసీలు వీరే...

పాలమూరు యూనివర్సిటీ- జి.ఎన్.శ్రీనివాస్
కాకతీయ యూనివర్సిటీ- ప్రతాప్‌రెడ్డి
ఓయూ - ఎం. కుమార్
శాతవాహన వర్సిటీ: ఉమేశ్ కుమార్
తెలుగు వర్సిటీ - నిత్యానందరావు
మహాత్మాగాంధీ వర్సిటీ- అల్తాఫ్ హుస్సేన్
తెలంగాణ యూనివర్సిటీ - యాదగిరిరావు
జయశంకర్ వర్సిటీ - జానయ్య
శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ వర్సిటీ- రాజిరెడ్డి

## యాదగిరిగుట్ట లడ్డూపై కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**శాసనసభ/ హైదరాబాద్:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రభుత్వం 60 కిలోల బంగారు తాపడం పెట్టనుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా అన్ని గుడుల లడ్డూలను టెస్టింగ్‌కు పంపితే యాదగిరి గుట్ట లడ్డూ భేష్ అని రిపోర్ట్ వచ్చింది. వేములవాడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే దేవాలయాల్లో 24 రకాల ఆన్‌లైన్ సేవలను అందించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.వేములవాడ రాజన్నకు 65 కిలోల బంగారంతో తాపడం చేయిస్తాం. బాసర సరస్వతి టెంపుల్ పునర్నిర్మాణం కోసం మాస్టర్‌ప్లాన్ రెడీ అయింది. వేములవాడను రూ.110 కోట్లతో అభివృద్ధి చేస్తాం'అని మంత్రి సురేఖ తెలిపారు.

## ఉద్ధవ్ శివసేన, కాంగ్రెస్ మధ్య విభేదాలు..? సీట్ల పంపకంపై లొల్లి..



**శాసనసభ / న్యూఢిల్లీ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు రెండు రోజుల క్రితం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 20న ఒకే విడతలో రాష్ట్రంలోని 288 స్థానాలకు పోలింగ్ నిర్వహించి, 23న ఫలితాలను వెల్లడించనున్నట్లు చెప్పింది. మహారాష్ట్రలో అధికార 'మహాయుతి', విపక్ష 'మహావికాస్ అఘాడీ(ఎంవీఏ)' మధ్య పోరు రసవత్తరంగా మారింది. హర్యానా ఎన్నికల విజయంతో బీజేపీ కూటమి 'మహాయుతి' మంచి జోరుపై ఉంది. మరోవైపు కాంగ్రెస్-శివసేన(ఠాక్రే)-ఎన్సీపీ(శరద్ పవార్) ఎంవీఏ కూటమిలో మాత్రం విభేదాలు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది.ఎన్నికలకు కేవలం ఒక నెల మాత్రమే ఉంది. ఎన్నికల ముందు ఠాక్రే శివసేన, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలేతో సీట్ల పంపకంపై చర్చలు జరపబోమని తెలిపింది. అయితే, కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే సేన, ఎన్సీపీ(శరద్ పవార్) ఎంవీఏ కూటమిలో 260 స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చినట్లు ఒక ప్రకటనైతే విడుదల చేసింది. శుక్రవారం శివసేన నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. మిత్రపక్షాలు కేవలం 200 సీట్లు మాత్రమే అంగీకరించాయని, నానా పటోలే పేరుని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలకు నిర్ణయాలు తీసుకునే సమర్థత లేదని విరుచుకుపడ్డారు. తాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, ముకుల్ వాస్నిక్, ఆ పార్టీ మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్ రమేష్ చెన్నితాలతో మాట్లాడానని, ఆ రోజు తర్వాత రాహుల్ గాంధీతో కూడా మాట్లాడతానని రౌత్ చెప్పారు.పెండింగ్‌లో ఉన్న నిర్ణయాలను వేగవంతం చేయాలని, చాలా తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని, మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలే నిర్ణయాలు తీసుకోలేరు, వారు జాబితాను ఢిల్లీకి పంపాలి, ఆపై చర్చలు జరగాలి, నిర్ణయం తీసుకోవాలి అని ఆయన అన్నారు. ఉద్ధవ్ ఠాక్రే మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో మరిన్ని స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తోంది. ఇదే కాంగ్రెస్, ఠాక్రే శివసేన మధ్య విభేదాలకు కారణమైందని తెలుస్తోంది. శివసేన ప్రతిపాదనకు నానాపటోలే అంగీకరించలేదని సంబంధిత వర్గాల సమాచారం.గత పార్లమెంట్ ఎన్నికల్లో 48 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ 13 సీట్లను గెలుచుకుంది. విదర్భలో మంచి ట్రాక్ రికార్డ్ ఉండటం, నానా పటోలేకి కంచుకోట కావడంతో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ఎక్కువ సీట్లను శివసేనకు ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. అయితే, ఈ పరిణామాలు మహావికాస్ అఘాడీపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో తెలియదు కానీ.. మహాయుతికి మాత్రం సహకరిస్తుందని పొలిటికల్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు బెయిల్



**శాసనసభ / న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు న్యాయస్థానంలో ఊరట లభించింది. దాదాపు రెండేళ్ల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు అయింది.ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ పిటిషన్ వేయగా..అందుకు ధర్మాసనం అనుమతిచ్చింది. మనీలాండ రింగ్ కేసులో 2022,మే నెలలో సత్యేందర్ జైన్ అరెస్ట్ అయ్యారు.ఇది కూడా చదవండి "ఆడు మగాడ్రా బుజ్జి"..హమాస్,హిజ్బుల్లాకు చుక్కలు చూపి స్తున్న నెతన్యాహూ..2015 నుంచి 2017 వరకు వివిధ వ్యక్తుల పేర్లతో చరాసు లు సంపాదించారని సీబీఐ ఫిర్యాదు మేరకు జైన్‌పై ఈడీ దర్యాప్తు చేపట్టింది. కనీసం నాలుగు కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేసినట్లు జైన్‌పై ఆరోపణలు ఉన్నాయి.జైన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాత్రం..దర్యాప్తు సంస్థల ఆరోపణలను తోసిపుచ్చారు.ఈడీ ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు. తగిన ఆధారాలు కూడా లేవన్నారు.

శాసనసభ తెలుగు దినపత్రిక
శనివారం 19 అక్టోబర్ - 2024

# తమన్నాను ప్రశ్నించిన ఈడీ



బిట్‌కాయిన్లు, ఇతర క్రిప్టోకరెన్సీలను సంపాదించవచ్చని హెచ్‌పీజెడ్ టోకెన్ యాప్‌లో చేసిన ప్రకటనకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో నటి తమన్నా భాటియాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం ప్రశ్నించారు. యాప్‌కు సంబంధించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నందుకే తమన్నాను ప్రశ్నించారని, ఆమెపై ఎలాంటి నేరసంబంధ కేసు నమోదుకాలేదని సంబంధిత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. యాప్ ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న కేసులో ఇప్పటిదాకా 299 సంస్థలను నిందితుల జాబితాలో చేర్చారు. వీటిలో 76 సంస్థలు చైనా అధీనంలో నడుస్తున్నాయి. వాటిలో పది మంది డైరెక్టర్లు చైనా జాతీయులు కాగా రెండు సంస్థలను విదేశీయులు నడిపిస్తున్నారు. బిట్‌కాయిన్లు, క్రిప్టో కరెన్సీల మైనింగ్ ద్వారా ఊహించని లాభాలు గడించవచ్చని ఆశపెట్టి కోట్లు దండుకున్నారని యాప్‌పై కోహిమా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదుచేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, బిట్‌కాయిన్ మైనింగ్ కోసం పెట్టుబడులు పెడితే భారీ లాభాలు కళ్లజూస్తారని ప్రచారం చేయడంతో ఎంతో మంది పెట్టుబడులు పెట్టారు. రూ.57వేల పెట్టుబడికి మూడు నెలలపాటు ప్రతిరోజూ రూ.4,000 ఇస్తామని చెప్పి కేవలం ఒకే ఒక్కసారి ఇచ్చి మానేశారని బాధితులు ఆరోపించారు. దీంతో దేశవ్యాప్తంగా సోదాలు చేపట్టిన ఈడీ ఏకంగా రూ.455 కోట్ల విలువైన స్థిర,చరాస్థులను జప్తుచేసింది. అసలు డైరెక్టర్లు లేకపోయినా డొల్ల కంపెనీలు సృష్టించి వాటి పేరు మీద బ్యాంక్ ఖాతాలు, మర్చెంట్ ఐడీలు తీసుకున్నారని తేలింది.

## 'దేవర'కు భారీ లాభాలు.. గ్రాండ్‌గా పార్టీ ఇచ్చిన ప్రముఖ నిర్మాత




ఎన్టీఆర్– కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కిన దేవర సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదుచేసింది. ఈ చిత్రం విజయంతో హీరో ఎన్టీఆర్‌తో పాటు ఆయన అభిమానులు, డిస్ట్రిబ్యూటర్లు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. దేవర వల్ల భారీ లాభాలు రావడంతో వారందరూ గ్రాండ్‌గా పార్టీ చేసుకున్నారు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ .కె నిర్మించిన ఈ సినిమా గత నెల 27న విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఇప్పటివరకు రూ. 509 కోట్లకు పైగానే వసూళ్లు రాబట్టినట్లు మేకర్స్ తెలిపారు. దేవర విజయం వల్ల థియేటర్ ఓనర్ల నుంచి క్యాంటీన్ నిర్వాహకుల వరకు అందరూ లాభపడ్డారని ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ గతంలో చెప్పారు. ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూటర్లతో పాటు తాను కూడా సంతోషంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. దేవర వల్ల చాలామంది లాభ పడ్డారని ఆయన అన్నారు. అయితే, ఈ సినిమాను పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూటర్లతో కలిసి నాగవంశీ ఒక పార్టీ చేసుకున్నారు. ఈమేరకు వారందరూ దుబాయ్ వెళ్లారట. దేవర విజయంతో భారీ లాభాలు రావడం వల్ల చాలా ఆనందంతో దుబాయ్‌లో సెలబ్రేషన్స్ చేసుకున్నారట. వరల్డ్ వైడ్‌గా మూడు వారాల్లో దేవర సినిమాకు రూ. 509 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికీ దేవర కలెక్షన్ల విషయంలో 50 శాతం ఆక్యుపెన్సీతో థియేటర్లు బాగానే రన్ అవుతున్నాయి. 183 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బరిలోకి దిగిన దేవర.. ఆ మార్క్‌ను ఎప్పుడో అందుకున్నాడు. మూడు వారాలకే సుమారు రూ. 80 కోట్ల నెట్ కలెక్షన్ల లాభాలు వచ్చినట్లు తెలుస్తోంది.

## నాలో మంచి నటిని చూస్తారు: మీనాక్షి చౌదరి

అందాల తార మీనాక్షి చౌదరి కెరీర్ ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే టాలీవుడ్ లో దూసుకుపోతోంది. వరుసగా అవకాశాలు అందుకుంటూ, గ్లామర్ బ్యూటీ అనిపించుకుంది. ఇప్పుడు ఈ హీరోయిన్ తనలోని నటిని కూడా ఆవిష్కరించే ప్రయత్నం చేస్తోంది. దీనికి 'లక్కీ భాస్కర్' సినిమాను ఉదాహరణగా చెబుతోంది. "లక్కీ భాస్కర్‌లో నా పాత్రపై చాలా ఆసక్తికరంగా ఉన్నాను. ఎందుకంటే నా పాత్రతో ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ దక్కుతుంది. సినిమాలో నా పాత్ర చాలా బాగుంటుంది. రొమాన్స్, ఫన్, సెంటిమెంట్ అన్నీ ఉంటాయి. ఇప్పటివరకు నేను చేసిన పాత్రల్లో ఇదే బెస్ట్. ఆడియన్స్ కు బాగా నచ్చుతుంది. నాలో మంచి నటిని చూస్తారు"అని మీనాక్షి చౌదరి పేర్కొంది. ఇలా 'లక్కీ భాస్కర్'తో పూర్తిస్థాయిలో తనలోని నటిని చూస్తారని నమ్మకంగా చెబుతోంది ఈ భామ. ఈ సినిమాతో పాటు ఆమె వెంకటేశ్, విశ్వక్ సేన్ సరసన సినిమాలు చేస్తోంది. 'లక్కీ భాస్కర్'లో తన పాత్రను చూసిన తర్వాత తన పాత్రను మరింతగా ఆదరిస్తారని చెబుతోంది. దీపావళి కానుకగా ఈనెల 31న థియేటర్లలోకి వస్తోంది 'లక్కీ భాస్కర్'.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సుమన్

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శుక్రవారం సినీ నటుడు సుమన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు సుమన్ను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సుమన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గతంలో సుమన్ శ్రీరామరాజ్యం మూవీ లో శ్రీరాముడి పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. చిత్రసీమలో సుమన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇక నిన్న గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం సుమన్ కుటుంబ సభ్యులకు అర్చక పండితులు వేదాశీర్వచనం పలికారు. ఇక ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట ఆలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ మహాద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. పునర్నిర్మాణం ముందు ఈ ఆలయం



ఎలా ఉండేదో నాకు తెలుసని, కేసీఆర్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆలయాన్ని చాలా అందంగా అద్భుత శిల్పకళతో నిర్మింపచేశారని మెచ్చుకున్నారు. ఎంతో మంది శిల్పులు పనిచేసి అద్భుత శిల్పాలను, గోపురాలను చెక్కారని, గుడిలోపలికి వెళ్తే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి వెళ్లినట్లు ఉందన్నారు. ఇంత అద్భుతమైన గుడిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, భవిష్యత్తులో యాదగిరిగుట్ట ఆలయం దేశ, విదేశాల్లో మరింత ఖ్యాతిని పొందుతుందని తెలిపారు.

# ఎమర్జెన్సీ విడుదలకు లైన్ క్లియర్.. రిలీజ్ డేట్‌పై సస్పెన్స్!




బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన పొలిటికల్ డ్రామా 'ఎమర్జెన్సీ'. ఇప్పటికే జూలైలోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోంది. గతనెల సెప్టెంబర్ 6న థియేటర్లలోకి వస్తుందని భావించినప్పటికీ.. ఊహించని విధంగా మరోసారి పోస్ట్‌పోన్ అయింది. దీంతో ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం లేదని ఫ్యాన్స్ అంతా ఫిక్స్ అయిపోయారు. తాజాగా తన అభిమానులకు కంగనా రనౌత్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎమర్జెన్సీ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ జారీ చేసినట్లు ట్విటర్ ద్వారా ప్రకటించింది. మా చిత్రబృందం సెన్సార్ పూర్తి చేసుకుందని.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపింది. ఈ విషయంలో మీ సహనానికి, మద్దతుకు ధన్యవాదాలు అంటూ పోస్ట్ చేసింది. కాగా.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. దీంతో ఈ మూవీపై ఓ వర్గం సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను చెడుగా చిత్రీకరించారంటూ ఈ చిత్రంపై ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా సెన్సార్ బోర్డ్ సైతం కొన్ని సీన్స్ కట్ చేయాలని చిత్రబృందానికి సూచించింది. అందువల్లే ఎమర్జెన్సీ వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా సెన్సార్ పూర్తి చేసుకోవడంతో త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుంది.



# రచిన్ రవీంద్ర సెంచరీ. కివీస్ 402



బెంగళూరు: చిన్నస్వామి స్టేడియంలో భారత్–న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్ మూడో రోజు కివీస్ జట్టు 91.2 ఓవర్లలో 402 పరుగుల వద్ద ఆలౌటైంది. కివీస్ జట్టు 356 పరుగుల ఆధిక్యంలో ఉంది. రచిన్ రవీంద్ర సెంచరీతో చెలరేగాడు. డెవన్ కాన్వే, టీమ్ సౌథీ హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. కివీస్ బ్యాట్స్‌మెన్లలో రచిన్ రవీంద్ర(134), డెవన్ కాన్వే(91), టిమ్ సౌథీ(65) విల్ యంగ్(33), డారీల్ మిచెల్(18), గ్లెన్ ఫిలిప్స్(14), టామ్ లాథమ్(15), టామ్ బ్లండెల్(05), మ్యాట్ హెన్రీ(08), అజాజ్ పటేల్(04) పరుగులు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ చెరో మూడు వికెట్లు, మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్ చెరో ఒక వికెట్ తీశారు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే.

## కీలక మైలురాయి..టెస్టు క్రికెట్‌లో కోహ్లీ - 9000



భారత్ – న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో భారత్ తరఫున ఈ ఘనత సాధించిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. సచిన్ (15,921), రాహుల్ ద్రవిడ్(13, 265), సునీల్ గావస్కర్ (10, 122) ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. మొత్తంగా ఈ ఘనత సాధించిన 18వ ప్లేయర్‌గా విరాట్ నిలిచాడు. 197 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ ఈ మైలురాయిని చేరుకున్నాడు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగిన విరాట్.. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకం పూర్తి చేసుకుని దూకుడు ప్రదర్శించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లోనూ అంతగా ఆకట్టుకోలేదు. గత కొంత కాలంగా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విరాట్‌కు ఈ ఇన్నింగ్స్ ఊరటనిచ్చేదే.

## అదంతా తాత్కాలికమే.. బాబర్ అజామ్ మళ్లీ వచ్చేస్తాడు: పాక్ మాజీ క్రికెటర్



పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ ఆటతీరు ఇటీవల దారుణంగా తయారైంది. చాన్నాళ్లుగా బాబర్‌ను తప్పించాలనే డిమాండ్లు అక్కడి అభిమానుల నుంచి వచ్చాయి. అయినా అతడికి అవకాశాలు ఇస్తూనే ఉన్న మేనేజ్‌మెంట్.. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు అనంతరం అతడిని పక్కన పెట్టేసింది. బాబర్‌తో పాటు సీనియర్ పేసర్ షహీన్ షా అఫ్రిదిని కూడా తప్పించింది. తాజాగా రెండో టెస్టులో ఇంగ్లాండ్‌ను పాకిస్థాన్ చిత్తు చేసి సంచలన విజయం నమోదు చేసింది. స్టార్లు ఇద్దరు లేకపోయినా గెలవడంతో వీరిద్దరికి జట్టులో చోటు కష్టమేనన్న వ్యాఖ్యలు వినిపించాయి. అతడి స్థానంలో వచ్చిన కమ్రామ్ ఘులామ్ సెంచరీతో రాణించడం ఇప్పుడు ఈ చర్చకు మరింత ఊపు తెచ్చింది. అయితే, బాబర్‌కు ఎప్పుడూ టీమ్‌లో స్థానం ఉంటుందని.. అతడిని పక్కన పెట్టడం తాత్కాలికమేనని మాజీ క్రికెటర్ బసిత్ అలీ వ్యాఖ్యానించాడు.'బాబర్ అజామ్‌ను తప్పించడంపై నానారకాలుగా వ్యాఖ్యలు వస్తున్నాయి. కానీ, అతడికి ఎప్పటికీ జట్టులో స్థానం ఉంటుంది. తప్పకుండా రెండు లేదా మూడు టెస్టుల తర్వాత జట్టులోకి వస్తాడు. ఫామ్ కోల్పోవడం క్రికెటర్లకు సహజమే. బాబర్ విషయంలో జట్టులో నుంచి తప్పించడం తాత్కాలికమే. మళ్లీ ఫుల్‌ఫామ్‌తో వస్తాడు" అని బసిత్ తెలిపాడు. ఇంతకుముందు రమీజ్ రజా కూడా పాక్ స్పాన్సర్‌షిప్‌లపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యాఖ్యనించిన సంగతి తెలిసిందే. తదుపరి కెప్టెన్ ఎవరు? పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి బాబర్ అజామ్ వీడ్కోలు పలికేశాడు. దీంతో అతడి స్థానంలో ఎవరిని నియమిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. దీనిపై బసిత్ అలీ స్పందిస్తూ.. "జట్టును ముందుండి నడిపించే నాయకుడిని ఎంపిక చేయడంపై పీసీబీ దృష్టిపెట్టాలి. రాబోయే కాలంలో కీలక టోర్నీలు ఉన్నాయి. పాక్ ఆతిథ్యం ఇవ్వబోయే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. ఈ పాత్రకు మహ్మద్ రిజ్వాన్ లేదా సల్మాన్ అఘాలో ఒకరు సరిగ్గా సరిపోతారనిపిస్తోంది. ఒకరిని పరిమిత ఓవర్ల ఫార్మాట్ల సారథిగా నియమిస్తే బెటర్" అని అలీ వెల్లడించాడు.

## నేటి నుంచి ప్రో కబడ్డీ లీగ్



'కబడ్డీ' కూతకు వేళైంది. ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్ నేటితో తెరలేవనుంది. తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్ మ్యాచ్‌తో లీగ్ మొదలవనుంది. ఈ మ్యాచ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాత్రి 8 గంటలకు ఆరంభమవుతుంది. రాత్రి 9 గంటలకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రెండో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ, యు ముంబాలు తలపడనున్నాయి. ప్రో కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్ స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. గత సీజన్‌ల కంటే భిన్నంగా.. పీకేఎల్ 11ను మూడు వేదికలకే పరిమితం చేస్తున్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నవంబర్ 9 వరకు పోటీలు జరుగుతాయి. నోయిడా, పుణేలు తర్వాతి దశ పోటీలకు ఆతిథ్యం ఇస్తాయి. 12 టీమ్‌లతో పీకేఆల్ 11 జరగనుంది. లీగ్ దశలో 132 మ్యాచ్‌లు జరగనుండగా.. ప్లే ఆఫ్స్ (ఎలిమినేటర్–1, ఎలిమినేటర్–2, రెండు సెమీఫైనల్స్, ఫైనల్) మ్యాచ్‌లతో కలిపి ఓవరాల్‌గా 137 మ్యాచ్‌లు ఉంటాయి. తెలుగు టైటాన్స్ టీమ్ ఇప్పటివరకూ పీకేఎల్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయింది. రెండో సీజన్‌లో మూడో స్థానంలో నిలవడమే అత్యుత్తమ ప్రదర్శన. గత మూడు సీజన్లుగా అయితే చెత్త ప్రదర్శనతో 12వ స్థానంలో నిలిచింది. 10 సీజన్లలో 192 మ్యాచ్‌లు ఆడితే.. 56 మాత్రమే గెలిచి, ఏకంగా 116 ఓడిపోయింది. అయితే ఈసారి కథ మారుస్తామని టైటాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పాడు. దబంగ్ ఢిల్లీకి టైటిల్ అందించిన కోచ్ కృషన్ కుమార్ హుడా ఈసారి టైటాన్స్ కోచ్‌గా రావడం సానుకూలాంశం. కృషన్ నేతృత్వంలో టీమ్ రాత మారుతుందా? లేదో చూడాలి.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

|| శనివారం 19 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# గ్రూప్-I మెయిన్స్ పరీక్ష ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక ఈ నెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే గ్రూప్ - I మెయిన్స్ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధివిధానాలపై ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహణకు రెండు రూట్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రెండు రూట్లలో (11) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8 వేల 08 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, లైజన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి తరగతి గదిలో డిజిటల్ పరికరాలతో లేని గోడ గడియారం ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుండి సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటి పర్యవేక్షణ రాష్ట్ర కమీషన్ పరిధిలో ఉంటుందని తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది పరీక్ష కేంద్రంలోకి ఫోన్ తీసుకురాకూడదని తెలిపారు. నాల్గవ



తరగతి సిబ్బంది కూడా ఫోన్ వినియోగించరాదని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 40 మంది డిజేబుల్ చాలెంజ్ అభ్యర్థులను పరీక్ష రాయడానికి ఇబ్రహీంపట్నం సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు పబ్లిక్ సర్వీస్ కమీషన్ వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆయా రూట్లలో తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ వారికి సూచించారు. పోలీసు అధికారులు తమ విధులను బాధ్యతయుతంగా నిర్వహించాలని పోలీసు నోడల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నుండి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్, పోలీస్ నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 29ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జీవో 29 వల్ల కలిగే నష్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే జీవో 29 రద్దు పిటిషన్‌పై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే, తీర్పు వచ్చే వరకు పరీక్షను వాయిదా వేయాలని పిటిషనర్ లు కోరారు. జీవో 29 వల్ల తమకు నష్టం జరుగుతుందని గ్రూప్-1 అభ్యర్థులు న్యాయవాది ద్వారా కోర్టుకు తెలిపారు. ఈ జీవో శాపంగా మారిందని తెలిపారు. జీవో 55ను అమలు చేయాలని తాము సీఎంను కోరినప్పటికీ పట్టించుకోలేదని కోర్టుకు తెలిపారు. తమను పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. అనంతరం, సుప్రీంకోర్టు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకువస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ను రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. జనరల్ కేటగిరీలోని



అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలను నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరారు. అయితే హైకోర్టు ఇందుకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# మియాపూర్‌లో చిరుత

## - మెట్రోస్టేషన్ సమీపంలో సంచారంతో కలకలం
## - అనుమానం.. చిరుత జాడ కోసం సీసీ కెమెరాలు

**మియాపూర్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హైదరాబాద్‌లో చిరుత సంచారం కలకలం రేపింది.. రద్దీగా ఉండే మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో చిరుత పులి కనిపించడంతో అక్కడి వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చిరుత సంచరిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో కొద్ది క్షణాల్లోనే వైరల్‌గా మారింది. శుక్రవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో మెట్రో స్టేషన్ వెనుక భాగంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు చిరుతను చూశారు. తమ సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు కూడా సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించారు. చిరుత ఎక్కడి నుంచి వచ్చింది..? ఎక్కడెక్కడ తిరిగింది..? అన్నది గుర్తించే ప్రయత్నం చేశారు. రాత్రి సమయం కావడంతో చిరుత ఆనవాళ్లు, అడుగుల గుర్తింపులో ఇబ్బంది ఉందని ఓ



అధికారి తెలిపారు. మెట్రో స్టేషన్ వెనకాల 200 ఎకరాల మేర ఖాళీ స్థలం, దట్టమైన అడవి ఉంది. అందులో నుంచే పులి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి జాడ గుర్తించాలని నిర్ణయించారు. చిరుత సంచారం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు స్థానికులకు సూచించారు. గతంలో పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లోనూ పులి కనిపించిందని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

# కుర్మేడు చౌరస్తాలో వెలగని ఆకాశ దీపాలు

## - ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కురుమేటి వెంకటరమణ




**చింతపల్లి, అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం కురుమేడు గ్రామ చౌరస్తా ప్రతిరోజు చాలా రద్దీగా ఉంటుంది సాయంత్రం మాత్రం చీకటిమయంగా కనిపిస్తోంది. అప్పటి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అభివృద్ధి నిధులచే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి వీధి దీపాలు ఏర్పాటు చేసినా గ్రామం చౌరస్తాలో అంధకారం వీడటం లేదు. కుర్మేడు నాలుగు రోడ్ల కూడలి. కురుమేడు- గొల్లపల్లి- -హైదరాబాద్ -నాగరాజ్ సాగర్ గ్రామచౌరస్తా హైదరాబాద్- నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విద్య, వైద్యం, వ్యాపారం, వ్యవసాయ పనిముట్లు, పత్తి విత్తనాలు,పురుగు మందుల కొనుగోళు ళ్ళ, ఇతర పనుల కోసం ప్రతి ఒక్కరు ప్రయాణం సాగిస్తుంటారు కనుక చీకటి కమ్ముకోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలకు రక్షణ కర-ువైంది.విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి గొల్లపల్లి రోడ్లులో లైట్లను అమర్చారు. మొదట్లో బాగానే ఈ దీపాలు పనిచేశాయి. ఆ తర్వాతే అసలు కథ ఆరంభమైంది. దీపాలు వెలగడం లేదని, మరమ్మత్తులు చేయాలని అధికారులకు, పాలకులు, ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా పునరుద్ధరించలేదు. వీటిలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయడం లేదు. ఇలా లక్షలకు పైగానే ఖర్చు చేసారు అయినా కుర్మేడ్ గ్రామానికి చీకటి చింతతీరడం లేదు. రాత్రి సమయంలో ప్రయాణీకులు గ్రామస్తులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నారు. ప్రధానంగా రహదారిపై రాత్రి సమయంలో ప్రయాణం వీరికి క్షణక్షణ గండంగా మారిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కురుమేటి వెంకటరమణ ఆరోపిస్తున్నారు. రెండు సంవత్సరాలకు పైగా ఈ హైమాస్ట్ లైట్లు పనిచేయక ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే ఈ ఆకాశ దీపాలను పునరుద్ధరించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.



**హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించాలంటున్న కురుమేటి వెంకటరమణ**

# నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## - మండలపరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపులు తనిఖీ

## - మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి



**చింతపల్లి, అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎరువుల విత్తనాల వ్యాపారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి అన్నారు. హాచింతపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు... దుకాణదారులు రైతులకు ఎరువులు, విత్తనాలు పురుగుల మందులు విక్రయించిన వెంటనే బిల్లు రసీదు ఇస్తున్నారా? లేదా? స్టాక్ రిజిస్టర్లు మొయింటెన్ చేస్తున్నారా? విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు ఎక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నారనే విషయాలపై ఆరా తీశారు. ఎరువులు లూజ్‌గా విక్రయించరాదని దుకాణాదారులను ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులకు అన్యాయం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడకుండా ప్రతీరోజు స్టాక్ చూసి ఎరువులు తెప్పించుకోవాలని సూచించారు.మారుమూల గ్రామాల లో బ్లాక్‌లో ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాయని,, నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు పురుగు మందులు అమ్మినచో డీలర్ల పై చట్టరీత్యా కఠిన చర్యలు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయాని హెచ్చరించారు.. .రైతులు అధీకృత లైసెన్సు పొందిన డీలర్ల వద్దనే పురుగుమందులు,విత్తనాలు మరియు ఎరువులు కొనుగోలు చేయలని తెలిపారు.

# మాతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



**చింతపల్లి, అక్టోబర్18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు మాతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపల్లి మండలం కుర్మపల్లి శాఖ సమావేశంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో రెచ్చగొడుతూ పేదల దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు ఇండియా బ్లాక్ పేరిట ప్రతిపక్షాలు గత ఎన్నికల్లో కొంత మేరకు బిజెపి ప్రభావాన్ని తగ్గించాయి బిజెపి అనుసరిస్తున్న మాతో న్మదం తగ్గించే దిశగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలు నిర్వహించాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా సర్వేలు ప్రజాభిప్రాయం పేరిట కాలయాపన చేస్తుందన్నారు. రైతు భరోసా నిధులను మంజూరు చేయలేదన్నారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యలపై పోరాటాలలో ముందు ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యదర్శిగా కుర్మపల్లి 1 గ్రామ కార్యదర్శిగా పోలేజి బ్రహ్మాచారి, కురుమ పల్లి 2 కార్యదర్శిగా చలిచీమల కోటేష్ సాయి, కార్యదర్శి దండేకర్ ఈశ్వర్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వుడు గుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, అమృతాచారి, శ్రీకాంత్, మురళి, వెంకటయ్య,రాజు, విటల్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 కు ఎంపికైన డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూర్ అక్టోబర్ 18 (శాసనసభ న్యూస్) :** గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ & ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 కు ఎంపికయ్యారు. ఈయన ఈ అవార్డును ఈ నెల 22వ తేదీ మంగళవారం రోజున హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానందులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్, గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజనారాయణ్ లు పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్య క్రమాలకు గాను ఈ అవార్డుకి ఎంపికయానని తెలిపారు.



# ప్రభుత్వం ప్రజల హెల్త్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

## - సీజనల్ వ్యాధులు అప్రమత్తత అవసరం

## - ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రస్తుత సీజన్లో వ్యాధులు జ్వరాలు ప్రబుతున్నవేళ ప్రతి పది మందిలో కనీసం ఆరుగురికి జ్వరాలు విరోచనాలు కలుగుతున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రజలు క్యూలు కడుతున్నారు ప్రభుత్వము వైద్యాధికారులు గ్రామాలలోని హెల్త్ వర్కర్స్ వెంటనే గ్రామాలలో, మున్సిపాలిటీలో ఇంటింటి సర్వే నిర్వహించాలని, బి ఆర్ ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు అన్నారు. అనేక మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న దృశ్య ప్రభుత్వ అధికారులు వైద్యులు మునిసిపల్ సిబ్బందితోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్ద ఎత్తున కదిలి రావాల్సిందిగా కోరారు. అదేవిధంగా ప్రజలలో రోగనిరోధక శక్తిని పెంచే మాత్రలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. బ్లడ్ యూరిన్ ఇలాంటి టెస్టులను ఉచితంగా నిర్వహించి ప్రజలకు కావలసిన మందులను ప్రభుత్వం వెంటనే అందజేయాలని, ఒక రకమైన హెల్త్ ఎమర్జెన్సీ ఏర్పడినందువల్ల ప్రజలు కూడా పూర్తి అప్రమత్తతో ఉండి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలనన్నారు. ఆరోగ్యం పై ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా ఉండడంవల్ల ప్రస్తుతం వచ్చే సీజన్లో రకరకాల సీజన్ జబ్బులను మనము ఎదుర్కొన గలుగుతామన్నారు. దయచేసి ప్రభుత్వం,వైద్యాధికారులు మున్సిపల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాల్సిందిగా ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు కోరారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### - వాహనదారుడు అక్కడికక్కడే మృతి



**యాచారం, అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. యాచారం సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాచారం మండలంలోని ఒక వెంచర్ లో తుపాకుల మల్లయ్య 33 (దేవరకొండ వాసి) వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రోజు మూడున్నర గంటల ప్రాంతంలో ఆహార సరుకుల కోసం బైక్ నెంబర్ %ఋా07ఖణ% 8268 పై బయలుదేరి తీసుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యం పిల్లి పల్లి గ్రామం వద్దకు రాగానే అదే సమయంలో ఆర్టీసీ బస్సు నెంబర్ %ఋా07ఖ+% 0688 ను డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా తుపాకుల మల్లయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయమై మృతుని అన్న పసుపులేటి వెంకట్రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కొత్త దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్టు యాచారం సీఐ శంకర్ కుమార్ తెలిపారు.

## నల్లమల అడవుల్లో వ్యక్తి అదృశ్యం



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామం శివారు ప్రాంతాల్లో శ్రీశైలం వెళ్తున్న భక్తుడు అదృశ్యం అయ్యాడు అమ్రాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమాడెం ఈదయ్య తండ్రి పెద్దయ్య, కులంయాదవ్, వయసు 34 సంవత్సరాలు, %=/శీ% షేర్ పల్లి, వర్త్య తండా దేవరకొండ, మండలం, నల్లగొండ జిల్లా,ఈ నెల 14వ తేదిన తమ ఊరి నుండి అప్పాజీ బైక్ పై శ్రీశైలం దర్శనానికి బయలుదేరి మన్ననూర్ గ్రామ సమీపంలో దారా బేస్ క్యాంప్ దగ్గర్లో తన బైక్, హెల్మెంట్ ,మొబైల్ ఫోన్, జర్కిన్ , వాటర్ బాటిల్ బ్యాగ్ పడి ఉన్నాయి.అతని కోసం కుటుంబ సభ్యులు పోలీస్ వారు వెతికి నప్పటి కికనబడడం లేదు కావున చుట్టుపక్కల గ్రామాల వారు గాని, పశువుల కాపరులు గాని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ గాని, దయచేసి అతని గురించి ఏమైనా సమాచారం తెలిసి ఉంటే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు అచ్చంపేట సీఐ 8712657731, అమ్రాబాద్ ఎస్ఐ 8712657740,రాందాస్ కానిస్టేబుల్ 9441918282.

## కేటీఆర్, హరీశ రావుకు కౌంటర్ ఇచ్చిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** మూసీ ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ చేస్తున్నారన్న కేటీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గతంలో రియల్ ఎస్టేట్ పేరుతో హైదరాబాద్ చుట్టూ కేటీఆర్ ప్లాట్లు అమ్ముకున్నారని అన్నారు. అప్పుడు ప్లాట్లు అమ్ముకోవడం వల్లే ఇప్పుడు రియల్ ఎస్టేట్ అని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తెలంగాణ పునర్జీవనం అని మాట్లాడిన హరీశ్ రావు.. అది ఎక్కడ చేశారో చూపించాలని ప్రశ్నించారు.

## నవనీత్ పత్తి పంటతో అధిక దిగుబడి



**దేవరకొండ అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నూజివీడు సీడ్స్ నవనీత్ పత్తి పంటపై రైతు క్షేత్ర ప్రదర్శనలి నూజివీడు సీడ్స్ వారి నవనీత్ పత్తి పంటతో రైతుకు అధిక దిగబడి లభిస్తుందని సాగుచేసిన రైతు నేనవత్ తిరుపతి అన్నారు శుక్రవారం నేరడుగొమ్ము మండలంలోని పలుగుతండ గ్రామంలో రైతుల సమక్షంలో పత్తి పంటపై క్షేత్రప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి యాద రాము మాట్లాడుతూ నవనీత్ పత్తి విత్తనాలు వేయడంతో రైతు అధిక లాభాలు పొందుతారు అని అన్నారు అంతేకాకుండా నవనీత్ అనే పత్తి విత్తనాలు తక్కువ కాలంలో పంట చేతికి వస్తుందని అన్నారు అలాగే రొండో పంటకు అనుకూలం పంట త్వరగా రావడం వలన గులాబి రంగు ఉధృతిని తపించుకోవచ్చును.వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు సంతొషం వ్యక్తం చేసారు

## నన్ను చంపేస్తామని బెదిరించినవారే చచ్చారు.. కేఏ పాల్ శాపనార్థాలు



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపాలని చూసిన వారు ప్రపంచంలో ఉన్నవారు అందరూ చచ్చారని తెలిపారు. మీరు చనిపోవాలి అనుకుంటే..తనను చంపాలని ఆలోచన తెచ్చుకోవాలని సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా తనను చంపాలని బెదిరింపు కాల్స్ చేస్తున్న వారికి గట్టిగా హెచ్చరికలు చేస్తూనే వారికి శాపనార్థాలు పెట్టారు. తాను తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై కేసులు వేశానని.. అయితే వారు డిస్క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయని.. అందుకే తనకు బెదిరింపులు వస్తున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు.

## రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమైన జీవో 29ను రద్దు చేయాలి

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్ తెలిపారు.ఇవాళ ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు ఇది నిదర్శనమన్నారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమైన జీవో 29ను రద్దు చేయాలన్నారు. ఈ జీవో 29 తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకారం కాకుండా 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ క్లియర్ చేసిన అభ్యర్థులను మె-యిన్స్ కు అర్హత కల్పించిందని ఆయన వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ ఏమాత్రం అమలు చేయలేదు. 563 పోస్టులకు అర్హత సాధించిన 31,382 మంది జనరల్ కోటా కిందే లెక్క అని, దీని వల్ల రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ వర్గాల ఉసురుపోసుకుంటోందని, వారికి రిజర్వేషన్ ప్రయోజనాలు అందకుండా చేస్తోందన్నారు ఎంపీ లక్ష్మణ్. గ్రూప్-1 నియామకాలపై వివాదాలు సృష్టించి%ౙ% కోర్టు కేసులు సాకుగా చూపి. నియామకాలను వాయిదా వేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు



కనిపిస్తోందని, జీవో 29పై ఆందోళన చెందుతున్న అభ్యర్థులతో ప్రభుత్వం చర్చలు జరపాలి%ౙ% వారి ఆవేదన వినాలన్నారు. వారి డిమాండ్లను సానుకూల దృక్పథంతో పరిగణించాలని, లేకుంటే గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేలా, వారి పక్షాన బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరిస్తున్నా అని ఆయన వ్యాఖ్యానించారు.

## దసరా పండక్కి దుమ్మురేపిన ఆర్టీసీ.. కళ్లు చెదిరేలా ఆదాయం

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** సాధారణంగా పండగల సందర్భంగా ఆర్టీసీలో ప్రయాణికుల రద్దీ ఉంటుంది. ఇక తెలంగాణలో పెద్ద పండగలైన బతుకమ్మ, దసరా అంటే జనం భారీగా ప్రయాణాలు చేస్తూనే ఉంటారు. ఈ సమయంలోనే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. ఆదాయం కూడా భారీగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి పండగల సీజన్‌లో కూడా తెలంగాణ ఆర్టీసీకి భారీగా వసూళ్లు వచ్చాయి. ఈనెల 1 నుంచి 15వ తేదీ మధ్య 15 రోజుల్లోనే కోట్లమంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయగా.. రూ.300 కోట్లకు పైగా ఆర్టీసీకి ఆదాయం వచ్చింది.




శాసనసభ

శనివారం 19 అక్టోబర్ - 2024

# ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలి : లోక్య నాయక్



**దేవరకొండ అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కీ బుధవారం వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జర్పుల లోక్యానాయక్..ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... చందంపేట మండలంలోని ఇరవై ఎనిమిది గ్రామ పంచాయతీలు కలవు ఏ ఒక్క గ్రామ పంచాయతీలో కూడా గ్రామసభలు పెట్టలేదు స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ కి ఎలాంటి సమాచారం లేదు గవర్నమెంట్ జీవో ప్రకారం కమిటీలోని సభ్యులను ఎంపీడీవో గారి నామినేట్ చేయాల్సి ఉంది ఈ కమిటీ లో జీవో ప్రకారం గ్రామ అభివృద్ధి కోరే వ్యక్తులను నియమించాల్సి ఉన్న కూడా నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కూర్చొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారు



ఇట్టి విషయం చట్ట విరుద్ధం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను మాత్రమే కమిటీలో సభ్యులుగా నియమించినారు ఇట్టి విషయంలో స్థానిక ఎంపీడీవో కీ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఎమ్మెల్యే ఎలా చెబితే అలా చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు కావున ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దుపరిచి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని తెలియజేయడం జరిగింది. వినతిపత్రం అందజేసిన వారిలో %జుఇ. వీుజ% బాలవర్ధిరాజ్,%దీ=ా% మండల నాయకులు అందుగుల సైదులు,%దీ=ా% ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తరి గోవర్ధన్,మండల నాయకులు కాట్రావత్ హరిలాల్,గోపాల్ తదితరులు ఉన్నారు.

# శరత్ సిటీ మాల్ 'చట్నీస్'లో ఫుడ్ సేఫ్టీ అధికారుల సోదాలు.. కుళ్లిన కూరగాయలు లభ్యం



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రెస్టారెంట్ల పరిస్థితి ఇప్పుడు పేరు గొప్ప.. ఊరు దిబ్బలా మారింది. బయటకి చూస్తే క్లాసీగా కనిపిస్తున్నా, వంటగది పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది.భోజన ప్రియుల దృష్టిని దూరంగా ఉంచి, నాలుగు మొక్కలు, కొత్త పంథాలను ఉపయోగించి యాంబియెన్స్‌ను మెరుగుపరుస్తున్నారు. కస్టమర్లు హోటళ్ల వంటగదిని పరిశీలించరు కనుక, వారు ఏది అందించినా తింటారు అని భావిస్తున్నాయి రెస్టారెంట్ యాజమాన్యాలు. ముఖ్యంగా హైదరాబాద్‌లో, విభిన్న ప్రాంతాల ప్రజలు నివసిస్తున్నారు. వీకెండ్ వచ్చేసరికి, ఇంట్లో వండడం కన్నా రెస్టారెంట్ల నుంచి ఆహారం ఆర్డర్ చేయడం లేదా వెళ్లి తినడం అనేది సర్వసాధారణం అయింది. కానీ, ఈ క్రమంలో నాణ్యత లేని పదార్థాలు, నిల్వ చేసిన ఆహార పదార్థాలను కస్టమర్లకు అందిస్తూ కొన్ని హోటళ్లు పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్, హోటళ్లపై కొరడా ఝుళిపిస్తున్నారు. నాణ్యత లోపానికి తావివ్వకుండా.. ఏ చిన్న పొరపాటు చేసినా కేసులు నమోదు చేస్తూ.. అవసరమైతే తగు చర్యలు తీసుకుంటున్నారు.ఆకస్మిక తనిఖీలు చేస్తూ హోటల్.. రెస్టారెంట్స్ యాజమాన్యాల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. అయితే.. తాజాగా కొండా పూర్‌లోని శరత్ సిటీ మాల్‌లో ఉన్న ప్రముఖ రెస్టారెంట్ చట్నీస్‌లో ఈనెల 16న ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అధికారుల తనిఖీల్లో ముడిసరుకు నిల్వ చేసిన ప్రదేశంలో, సరుకుల్లో బొద్దింకలు దర్శనమిచ్చాయి. అంతేకాకుండా.. FSSAI లైసెన్స్ ఉండాల్సిన ప్రదేశంలో లేదని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. పిండి, రవ్వ నిల్వల్లో నల్ల పరుగుల కనిపించాయని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. ముడి సరుకులతో పాటు శానిటరీ ద్రవాలు ఒకే చోట నిల్వ చేయబడ్డాయని, వాష్ ఏరియా మొత్తం దుర్వాసనతో చాలా దుర్గంధంగా ఉందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. నిల్వ ఉంచిన ఉల్లిపాయలు, క్యాబేజీతో పాటు పలు కూరగాయలు కూడా చెడిపోయి మానవ వినియోగానికి పనికిరాని విధంగా ఉన్నాయని తెలిపారు. ఫుడ్ హ్యాండ్లర్లకు ఆహార భద్రత శిక్షణ, ధృవీకరణ (FoSTaC) లేదని, సరుకులు కోసేందుకు ఇనుప కత్తులు వాడుతున్నట్లు గుర్తించామని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో చట్నీస్ రెస్టారెంట్ కు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# వివాహ వేడుకలో పాల్గొన్ని వధువరులను ఆశీర్వాదించిన

## - కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్



**చండూర్ అక్టోబర్ 18 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలం మనీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మెలిగే ప్రతిభ వెడ్స్ శ్రీకాంత్ వివాహా వేడుకలో పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమర్,ప్రజానాట్యం మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గొరిగి సత్తయ్య, ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాసులు, మలిగే యాదయ్య,పగిళ్ల బిక్షం, దెందే అంజయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అద్దెభవనాల్లో గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లింపులు చేయాలి : ఎస్ఎఫ్ఐ




**దేవరకొండ అక్టోబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తలు సమావేశం లో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ప్రారంభ మవుతున్న విద్యాసంస్థలలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలును యాజమానులు తాళ్లం తీయడం లేదు.గత 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని అద్దె చెల్లించక పోవడంతో తాము చేసేది ఎమిలేక మూసివేస్తున్నామని ప్రకటి స్తున్నారు.విద్యాసంస్థకు వచ్చిన విద్యార్థులు,తల్లిదండ్రులు, టీచర్స్ అంతా బయటే ఉన్నారని అధికారులు మాట్లడుతున్న తాళ్లలు తీయడం లేదని,తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ నాయకులు నేర్లపల్లి జై చరణ్ ,జల్లెల ఇద్ధిరాములు, పోట్ల రాకేష్,మంజుల, నేనావత్ సరస్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారులి